
# ప్రకృతి పచ్చదనానికీ! పొరులు పచ్చగా నిండు నూరేండ్లు బ్రతకడానికి ప్రకృతీమాత శక్తే కారణం!

## -ఆమెయ్యే అమ్మ! దుర్గమ్మ! ముగురమ్మల మూలపుటమ్మ!-




సుధామధురసా లతిక – వల్లికాగిరి మల్లికామ తల్లిక। నచ్చిమెచ్చిన ఆరాధనాభావంగల పిల్లాపాపలతో కూడి ఆడి, పాడి పరవశం చెందుతూ వారి ఆరోగ్య, ఆహారములనందించే 'అమ్మ' శక్తి దేవతే! ఈ ప్రకృతి పచ్చలహారం వేసుకుని పూలను తాకుతూ, లతాదుల్ని కదిలిస్తూ, వనాల నుంచి, జనవాసాలకు వీవింపచేసే గాలులతో సర్వత్రా ఆరోగ్యం, ఆనందం, ఉత్సాహం కల్గించే శక్తి ఆ అమ్మకే ఉన్నది. వైరాగ్యంతో ఒళ్ళంతా బూడిద పూసుకుని జంతుచర్మం కట్టుకుని ఉండే పరమశివుని పరవశింపచేసిన ఆ పర్వతరాజపుత్రి లిరువురూ ప్రణయయాత్ర శోభను నేత్రపర్వంగా చూడవచ్చునంటారు గానీ, జ్ఞాన చక్షువులున్న మహాయోగులే చూడగలరు. ఆ అమ్మ అనేక రూపాల్లో నదులుగ తరువులుగ సిరులుగ, వనలక్ష్మిగా అందములగు కందమ్ముల నందనవనములను దాటి నవరసభావ సంధల నందించెడు 'మధు' మందాకినిగ సాగరమ్ముల మాముంగిటకున్ వారును అన్నారు వనగిరి దేవతలు, కలుషిత మనస్కులను మందాకిని రోషావేషాలను చూపుతుందని కేదార్‌నాథ్ సంఘటన ఘోషించింది.

శక్తి స్త్రీ స్వరూపంగా, మహాశక్తిగా, మాతృవాత్సల్యమును పెంచే ముగ్గురమ్మల మూలపుటమ్మగా భావనను ఆవిష్కృతం చేసినది భారతదేశమే! ఆ అమ్మశక్తి అనుగ్రహములు లేనిదే, శివునకుగానీ, బ్రహ్మకుగానీ, విష్ణువుకుగానీ శౌర్యమూ, సౌందర్యమూ, వీరమూ, విజయమూ సిద్ధించవు. మహాలక్ష్మికారణంగా భారతదేశం భాగ్యవంతమైంది. సరస్వతి కారణంగానే బ్రహ్మ సృష్టి క్రమం చేయకలిగాడు. పార్వతి అర్ధ శరీరం యివ్వడం వల్లనే రౌద్రశక్తినుంచీ శౌర్యశక్తిని కలిగియున్నాడు. క్షీరసాగర మదన సమయంలో అంతపర్వతమును కవ్వంగా విష్ణువు నిలుపకలిగాడంటే మాయాశక్తియే కారణమైంది. కృష్ణుడు అవతరించే సందర్భంలో 'మాయ'ను తోడుకమ్మని ఆరాధించాడు. ఆమెను అదృశ్యంగా దగ్గరుంచుకొనే లీలమాత్రంగా అనేకమంది రక్కసులను సంహరించాడు. ఆమెనే 'దుర్గ'గా పిలిచాడు. ఆ శక్తి ఒక్కటేం విటి– లోకకళ్యాణార్థం ఎన్ని కార్యాలు చేసిందో. ఎన్ని పేరులో ఎన్నెన్ని దుర్గమమైన సంహార కార్యక్రమాలు చేసిందో! సృష్టిని క్రమం తప్పకుండా నడిపిస్తున్న ఆ 'దుర్గ'కు కృతజ్ఞతగా దుర్గా నవరాత్రములను దేవాదిదేవతలు సహితమూ చేస్తున్నారు.

తొలిరోజున ఆ తల్లిని శైలపుత్రిగా, అచల శక్తిగా ఆరాధిస్తాం. మలినాడు బ్రహ్మచారిణియైన అద్వైతశక్తి, తదుపరి త్రిపురసుందరిగా లలితా శక్తి, చండిగా అద్భుతశక్తి, గాయత్రిగా మేధాశక్తి శాంభవిగా ఆత్మశక్తి, సరస్వతిగా విద్యాశక్తి మహాలక్ష్మిగా ధనశక్తి, మహాకాళిగా, భీకరశక్తి అపరాజితగా దుర్గాశక్తి, గాయత్రి సావిత్రిగా ఆమె కరుణా కటాక్షములతో విజ్ఞానములే గాకుండా, కార్తీక మాసంలో భూదేవీ అంశారూపమైన సత్యభామగా నరకాసురుణ్ణి సంహరించడంలో కృష్ణునికి తోడవుతుంది.

ఇక్కారణంగానే పల్లెల్లో, గ్రామాల్లో, పొలిమేరల్లో అనేకమహిమలు కల గ్రామదేవతలు వెలిసారు. వారందరూ శక్తి స్వరూపిణులే! భూతప్రేత పిశాచముల బారినుండి అమ్మల అనుగ్రహమే రక్షిస్తుంది. గ్రామానికి రక్షణ కవచం ఆ గ్రామదేవతలే. గ్రామస్థులు ఘనంగా చీరలిచ్చి, సారెలిచ్చి, అమ్మ చావిడిలోనే అక్కడే వండి నివేదనలు చేస్తారు, ఉత్సవాలు చేస్తారు.

### పాండవుల విజయం కోసం ధర్మరాజే దుర్గా స్తోత్రం చేసాడు

### మహాభారతంలోని విరాటపర్వంలోని దుర్గాస్తుతి

విరాటనగరం రమ్యం గచ్ఛమానో యుధిష్ఠిరః అస్తువన్మనసా దేవీం దుర్గాం త్రిభువనేశ్వరీం. (1) యశోదా గర్భ సంభూతాం నారాయణ వర ప్రియాం, నందగోప కులేజాతం మంగళ్యాం కులర్ధినీం. (2) కంసవిద్రావణ కరీ మసురాణాం క్షయంకరీం, శిలాతట వినిక్షిప్తా మాకాశం ప్రతిగామినీమ్. (3) వాసుదేవస్య భగినీం దివ్య మాల్య విభూషితాం, దివ్యాంబర ధరాం దేవీం ఖడ్గఖేటక ధారిణీమ్. (4) భారావతరణే పుణ్యే యే స్మరంతి సదా శివాం, తాన్ వై తారయసే పాపాత్ పంకే గావిమ దుర్బలామ్. (5) స్తోతుం ప్రచక్రమే భూయో వివిధైః స్తోత్ర సంభవైః ఆమంత్ర్య దర్శనా కాంక్షీ రాజా దేవీం సహానుజః (6) నమోస్తు వరదే కృష్ణే కుమారి బ్రహ్మచారిణి, బాలార్కసదృశాకారే పూర్ణచంద్ర నిభాననే. (7) చతుర్భుజే చతుర్వక్త్రే పీనశ్రోణి పయోధరే మయూరపింఛ వలయే కేయూరాంగద ధారిణీ. (8) భాసిదేవి యథా పద్మా నారాయణ పరిగ్రహః స్వరూపం బ్రహ్మచర్యం చ విశదం గగనేశ్వరీ. (9) కృష్ణచ్ఛవి సమాకృష్ణా సంకర్షణ సమాననా, భిభ్రతీ విపులౌ బాహూ శక్రధ్వజ సముచ్ఛ్రయౌ. (10) పాత్రీచ పంకజీ ఘంటీ స్త్రీ విశుద్ధా చ యా భువి, పాశం ధనుర్మహాచక్రం వివిధాన్యా యుధాని చ. (11) కుండలాభ్యాం సుపూర్ణాభ్యాం కర్ణాభ్యాం చ విభూషితా, చంద్ర విస్పర్ధినా దేవి ముఖేన త్వం విరాజసే. (12) ముకేటేన విచిత్రేణ కేశబంధేన శోభినా, భుజంగా భోగవాసేన శ్రోణి సూత్రేణ రాజతా. (13) విభ్రాజసే చావబద్ధేనే భోగే నేవేహ మందరః ధ్వజేన శిఖిపింఛానా ముచ్ఛ్రితేన విరాజసే. (14) కౌమారం వ్రతమాస్థాయ త్రిదివం పావితం త్వయా, తేనత్వం స్తూయసే దేవి త్రిదశైః పూజ్యసేపి చ. (15) త్రైలోక్య రక్షణార్థాయ మహిషాసుర నాశిని, ప్రసన్నా మే సురశ్రేష్ఠే, దయాం కురు శివాభం (16) జయా త్వం విజయా చైవ సంగ్రామే చ జయప్రదా, మమాపి విజయం దేహి వరదా త్వం చ సాంప్రతం (17) వింధ్యే చైవ నగశ్రేష్ఠే తవ స్థానం హి శాశ్వతం, కాళి కాళి మహాకాళి ఖడ్గ ఖట్వాంగ ధారిణి (18) కృతానుయాత్రా భూత్యైస్త్వం వరదా కామచారిణీ, భారావతారే యే చత్వాం సంస్మరిష్యంతి మానవాః (19) ప్రణమంతి చ యే త్వాం హి ప్రభాతే తు నరాభువి, తేషాం దుర్లభం కించిత్ పుత్రతోతిః ధనదోపివా (20) దుర్గాత్ తారయసే దుర్గే తత్త్వం దుర్గా స్మృతా జనైః, కాంతా రేష్వవసన్నానాం మగ్నానాం చ మహార్ణవే. (21) దస్యుభిర్వా నిరుద్ధానాం క్వం గతిః పరమా నృణాం, జలప్రతరణే చైవ కాంతారేష్వటవీషు చ (22) యే స్మరంతి మహాదేవి న చ సీదంతి తే నరాః త్వం కీర్తిః శ్రీర్ధృతిః సిద్ధి హ్రీర్విద్యా సంతతిర్మతిః (23) సంధ్యా రాత్రిః ప్రభానిద్రా జ్యోత్స్నాకాంతిః క్షమా దయా, నృణాం చ బంధనం మోహం పుత్రనాశం ధనక్షయం (24) వ్యాధి మృత్యు భయం చైవ పూజితా నాశయిష్యసి, సోహం రాజ్యాత్ పరిభ్రష్టః శరణం త్వాం ప్రపన్నవాన్ (25) ప్రణతశ్చ యథామూర్ధ్నా తవ దేవి సురేశ్వరి, త్రాహిమాం పద్మ పత్రాక్షీ సత్యే సత్యాభవస్వనః (26) శరణం భవ మే దుర్గే శరణ్యే భక్తవత్సలే, ఏవం స్తుతా హి సాదేవీ దర్శయా మాస పాండవమ్. (27) ఉపగమ్య తు రాజాన మిదం వచనమబ్రవీత్, శృణు రాజన్ మహాబాహో మదీయం వచనం ప్రభో. (28) భవిష్యద్యచిరా దేవ సంగ్రామే విజయస్తవ, మమ ప్రసాదాన్నిర్జిత్య హత్వా కౌరవవాహినీమ్ (29) రాజ్యం నిష్కంటకం కృత్వా భోక్ష్యసే మేదినీం పునః భ్రాతృభిః సహితో రాజన్ ప్రతీం ప్రాప్స్యసి, పుష్కలామ్ (30) మత్ప్రసాదాచ్చ తే సౌఖ్యమా రోగ్యం చ భవిష్యతి, ఏ చ సంకీర్తయిష్యంతి లోకే విగత కల్మషాః, తేషాం తుష్టా ప్రదాస్యామి రాజ్య మాయుర్వపుః సుతమ్. (31) ప్రవాసే నగరే చాపి సంగ్రామే శత్రుసంకటే, అటవ్యాం దుర్గకాంతారే సాగరే గహనేగిరౌ (32) యే స్మరిష్యంతి మాం రాజన్ యథాహం భవతా స్మృతా (33) న తేషాం దుర్లభం కించిదస్మిన్లోకే భవిష్యతి, ఇదం స్తోత్రవరం భక్త్యాశ్రుణుయాద్ వా పఠేత వా. (34) తస్య స్వరాణి కార్యాణి సిద్ధిం యాస్యంతి పాండవాః మత్ప్రసాదాచ్చ వః సర్వాన్ విరాటనగరే స్థితాన్. (35) న ప్రజ్ఞాస్యంతి కురవో నరా వా తన్నివాసినః ఇత్యుక్త్వావ వరదా దేవీ యుధిష్ఠిర మరిందమం, రక్షాం కృత్వాచ పాండూనాం తత్రైవాంత రధీయత. (36)

॥దుర్గాస్తవమ్ సమాప్తమ్॥

